వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# మదనపల్లెకు 2న సిఎం రాక

## సిద్ధం సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపి



మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ 2న మదనపల్లెకు విచ్చేస్తున్నట్లు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి తెలిపారు. సిఎం బస్సుయాత్రలో భాగంగా మదనపల్లెలో సిద్ధం సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మేమంతా సిద్ధం నినాదంతో జరగనున్న సిద్ధం సభ నిర్వహించే పట్టణంలోని కదిరిరోడ్డు టిప్పుసుల్తాన్ మైదానాన్ని ఎంపితో పాటు సిఎం ప్రోగ్రామం కోఆర్డినేటర్ తలశిల రఘురామ్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు పరిశీలించారు. సిద్ధంసభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. సభా ప్రాంగణం పరిశీలన అనంతరం కార్యకర్తలతో సమావేశమై సిఎం సభ విజయ వంతానికి పలు సూచనలు ఇచ్చారు. వీరి వెంట రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, ముబషిర్ అహ్మద్, లియాఖత్, శశాంక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం

## ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించిన షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా ఘనంగా జరిపారు. శుక్రవారం షాజహాన్‌బాషా నివాసం వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి టిడిపి జెండాను ఎగురవేశారు.



# టిడిపికి ఓట్లేస్తే బిజెపికి వేసినట్లే

## 2న మదనపల్లెలో సిఎం సిద్ధంసభ

## రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి



మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :

ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లేస్తే బిజెపికి వేసినట్లేనని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంపి అతిథిభవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపి మాట్లాడుతూ ఈనెల 2న మంగళవారం పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 1న కదిరి నుంచి మొలకలచెరువుకు విచ్చేసి అటు నుంచి బస్సుయాత్ర 2న మదనపల్లెకు రావడం జరుగుతుందన్నారు. ఇక్కడ సభ నిర్వహించిన తరువాత పుంగనూరుకు వెళ్ళి అక్కడే బస చేయడం జరుగుతుందన్నారు. అటునుంచి చిత్తూరుజిల్లాలో సిఎం సిద్ధం సభలు నిర్వహిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ ఐదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మదనపల్లె, తంబళ్లపల్లెలో ఐదురోడ్లు కూడా కొత్తగా వేయలేదన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో ప్రజా అవసరాల మేరకు విస్తారంగా రోడ్లు వేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మదనపల్లెలో మెడికల్ కళాశాల, మదనపల్లె-తిరుపతి నాలుగులైన్ల రోడ్లు, మదనపల్లె-మొలకలచెరువు డబుల్‌రోడ్డు, మదనపల్లెలో కేంద్రీయ విద్యాలయం, బిటి కళాశాల యూనివర్శిటి, తంబళ్లపల్లె, పుంగనూరులో రిజర్వాయర్ నిర్మాణం, హెచ్ఎన్ఎస్ కాలువ వెడల్పుకు టెండర్లు, అనేక అభివృద్ధి పనులు జరిగినా మదనపల్లెలో ఏమీ జరగలేదనడం చంద్రబాబుకు తగునా అన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు జిమ్ముక్కులను ఎవరూ నమ్మరు అన్నారు. ముస్లిం మైనార్టీలకు వైకాపా అండగా ఉంటుందన్నారు. మైనార్టీలకు ఏ వ్యతిరేక బిల్లు పెట్టినా వైకాపా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. మదనపల్లెలో జరిగే సిఎం సిద్ధం సభను జయప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాయచోటీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, షమీంఅస్లాం మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, యువ నాయకులు శశాంక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప రేసు గుర్రాలు వీరే



## కడప పార్లమెంట్‌కు భూపేష్ రెడ్డి

## రాజంపేట అసెంబ్లీకి సుగవాసి బాల సుబ్రమణ్యం



కడప,ప్రభాతవార్త బ్యూరో,మార్చి 29 :

తెలుగుదేశం పార్టీ చివరి జాబితాలో కడప పార్లమెంట్, రాజంపేట అసెంబ్లీలకు అభ్యర్థులను శుక్రవారం ఆపార్టీ ప్రకటించింది. కడప పార్లమెంట్‌కు చదిపిరాళ్ల.భూపేష్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీకి సుగవాసి బాలసుబ్రమణ్యం పేర్లను ఖరారు చేశారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు అభ్యర్థుల జాబితా ప్రకటించారు. దీంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను పూర్తి స్థాయిలో ప్రకటించినట్లైంది. సుగవాసి. బాలసుబ్రమణ్యం మొదట రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు చేసినప్పటికీ పొత్తులో భాగంగా ఈ సీటు బిజెపికి కేటాయించారు. ఈ కారణంగా బాలసుబ్రమణ్యం రాజంపేట అసెంబ్లీ బరిలో దింపారు. ఈయన గతంలో కడప జిల్లా ఇన్‌చార్జి జెడ్పీ ఛైర్మెన్ గా పని చేశారు. అంతేగాక ఈయన తండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు రాజంపేట ఎంపీగా, తెలుగుదేశం ప్రభుత్వంలో పని చేశారు. సామాజిక వర్గాల సమీకరణలో భాగంగా బలిజలకు ఈ స్థానం కేటాయించడంతో సుగవాసి బాలసుబ్రమణ్యం ను వరించింది, రాజంపేట ఇంచార్జిగా ఉన్న బత్యాల చంగల్‌రాయుడుకు రిక్తహస్తం ఇచ్చారు. కడప పార్లమెంట్ బరిలో దిగనున్న చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి కి ఎంపీ టికెట్ అనూహ్యంగా దక్కింది. జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్‌గా ఉన్న భూపేష్ రెడ్డికే అసెంబ్లీ టికెట్ దక్కుతుందని బావించారు. బిజెపి తో పొత్తులో భాగంగా ఈ సీటును టిడిపి వదులుకోవాల్సి వచ్చింది. దీంతో భూపేష్ రెడ్డి ని కడప పార్లమెంట్‌కు పంపించారు. అభ్యర్థుల ఎంపిక పూర్తి కావడంతో ఆ పార్టీ ప్రచారం పై దృష్టి సారించంది,

## మౌళిక వసతులు కల్పించడంలో

# వైసిపి ప్రభుత్వం విఫలం

## - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, మార్చి 29, ప్రభాత వార్త :

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మౌళిక వసతులు కల్పించడంలో విఫలమైయిందని, ప్రజాధనం దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు కనీస మౌళిక వసతులు కల్పించలేదని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని 23,24 వార్డులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంనిర్వహించారు. వార్డులోని ప్రజలకు కనీస మౌళిక వసతులు గురించి అడిగి తెలుసుకునిస్వయంగాపరిశీలించారు. అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలు, రోడ్లు, వీధిలైట్లు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కి ఓట్లు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది సమస్యలు లేకుండా చేస్తానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. 20 సంవత్సరాలుగా అధికారంలో లేకపోయినా తాను అన్ని వేళలా ప్రజల సమస్యల కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజ కష్ట సుఖాలు చూసుకుంటూ తన జీవితం ప్రజాసేవకే అంకితం చేశానని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి రాహుల్‌రెడ్డి, గాజుల ఖాదర్‌బాష, సంజీవరెడ్డి, బేపారి జాఫర్ అలిఖాన్, ఖాదర్ మోదీన్, జయరాంరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శివారెడ్డి, రెడ్డెయ్యనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.



### ఘన స్వాగతం పలికిన ప్రజలు

రాయచోటి పట్టణంలో 23,24 వార్డులలో ప్రచారానికి వెళ్లిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికిఆయనఅభిమానులు, కార్యకర్తలు బాణ సంచా, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఆయన వెంట ప్రచారంలో వార్డు ప్రజలు భారీగా పాల్గొన్నారు. పలుచోట్ల మహిళలు ఆయనకు హారతులు పట్టారు. మహిళలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా అధికారంలోకి వచ్చిన కొన్ని నెల్లలోనే వాటిని పరిష్కరిస్తానని రాంప్రసాద్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు.

## భవిష్యత్తు కోసమే వైకాపాను గెలిపించాలి

## ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :

ప్రజలు, రాష్ట్ర భవిష్యత్తు కోసం వైకాపాను మళ్ళీ గెలిపించి ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం బసినికొండ దర్గాలో పూజలు నిర్వహించి అంబేద్కర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, యువ నాయకులు శశాంక్‌రెడ్డిలతో కలసి ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన వైకాపా ప్రభుత్వం ఐదేళ్ళలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదలకు, పెత్తందార్లకు జరిగే యుద్ధంలో పేదలు గెలవాలంటే జగన్‌ను గెలిపించాలన్నారు. ఫ్యాన్‌గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డమ్మ, వెలుగుచంద్రా, మండలపార్టీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ నాగరాజు, మార్కెట్‌ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, యువసేన హర్షవర్ధన్‌రెడ్డి, కరీముల్లా, సర్పంచ్ ఇస్మాయిల్, శరత్‌రెడ్డి, బండిమనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మదనపల్లెకు మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి రాక

మదనపల్లె, మార్చి 29 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం మదనపల్లెకు విచ్చేస్తున్నట్లు ఆపార్టీకి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, భర్నపల్లి రవికుమార్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. బెంగుళూరు నుంచి మదనపల్లె మీదుగా కలికిరికి వెళ్ళనున్నట్లు తెలిపారు. మాజీ సిఎం రాక సందర్భంగా ఆయనను భారీగా స్వాగతించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి ఎంపి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించి, కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోడీని ఎన్నుకోవాలని వారు కోరారు. మాజీ ముఖ్యమంత్రి రాక సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# ఏడు లారీలు సీజ్ నగదు స్వాధీనం

:రైల్వేకోడూరు,,మార్చి 29,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాలు రైతులు పొట్టేళ్లను విక్రయించి గూడూరు సంత నుంచి నగదుతో తరిగి వస్తుండగా చిట్వేల్ పోలీసులు అనంపల్లె వద్ద ఏడు లారీలను ఆపి అందులో నగదు తీసుకు వస్తున్న వ్యాపారులను అదుపులోకి తీసుకు వస్తున్న వ్యాపారులను అదుపులోకి తీసుకున్నట్లు కోడూరు సిఐ టి.బాబు తెలిపారు.ఈయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు తీసుకుని రావడంతో ఆ వాహనాల్లో వస్తున్న వ్యాపారులను,లారీలను సీజ్ చేసి,నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరి వద్దకు 14 లక్షల 1900 నగదు ఉన్నట్లు,నగదును స్వాధీనం చేసుకుని,వారిని అదుపులోకి తీసుకుని,ఎన్నికల అధికారికి నగదును అప్పగించినట్లు తెలిపారు.అయితే వీరి వద్ద నుంచి 14 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపితే బయట పుకార్లు సుమారు 40 లక్షలు మేర వ్యాపారుల వద్ద ఉన్నట్లు చర్చించుకున్నట్లు తెలుస్తుంది.ఈ విషయమై చిట్వేల్ పోలీసులను వివరణ కోరగా వారి వద్ద ఉన్నది 14 లక్షలేనని తెలిపారు

## కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...

# 273 ఫిర్యాదులకు 266 పరిష్కారం

## రూ.1,09,89,640 ల నగదు, రూ.54,06,904 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మార్చి 29 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 273 ఫిర్యాదులు అందగా.. 266 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 29-03-2024 (శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 273 ఫిర్యాదులు అందగా.. 266 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 7 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి ప్రింట్ మీడియా ద్వారా 59 ఫిర్యాదులు అందగా.. 53 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 6 ప్రోగ్రెస్ లోవున్నాయి. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 40 ఫిర్యాదులు అందగా.. 40 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.

4లో

# వైసిపి పాలనలో ప్రొద్దుటూరు పట్టణం అభివృద్ధి జరగలేదనడం అవివేకం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 29, ప్రభాతవార్త: వైసీపీ పాలనలో అభివృద్ధి జరగలేదనడం ప్రొద్దుటూరు టీడీపీఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయనతనయుడు నంద్యాల కొండారెడ్డి అవివేకమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో 10కోట్ల అభివృద్ధి కూడ చేయలేదని, కేవలం ప్రజలనుమభ్యపెట్టే వ్యాఖ్యలు చేశానని, తాను చేసిన అభివృద్ధిని తెలపాలని వారు అడిగారని 24వేల మందికి ఇళ్ల స్థలాలు అందజేశామని, లక్షా 80వేల రూపాయలతో ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, 56కోట్లతో నాడు నేడు కిందప్రభుత్వ పాఠశాలలకు మౌళిక సదుపాయాలు కల్పించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో పాటు మున్సిపల్ నిధుల కింద 150కోట్లతో అమృత్ పథకం కింద ప్రొద్దుటూరు దాహార్తీ తీర్చామని, 120కోట్లతో 41వార్డుల్లోరోడ్లు, కాల్వలు నిర్మించామని, మైదుకూరు రోడ్డును విస్తరించి, డివైడర్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేశామని, ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డు వెడల్పు, డివైడర్ల నిర్మాణం, విద్యుత్ దీపాలఏర్పాటుచేశామని, 5కోట్ల రూపాయలతో మున్సిపల్ గాంధీ పార్కు అభివృద్ధి, 2కోట్లతో టూటౌన్ బైపాస్ రోడ్డులో పార్కు అభివృద్ధి, 4ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, దాదాపు 4కోట్ల 70లక్షలతో ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం, రాజుపాళెం మండలంలోని కొట్టాల, ప్రొద్దుటూరు మండలంలోని నరసింహాపురం, బొజ్జవారిపల్లె తదితర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణం, కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో 5లక్షల 50వేల రూపాయలతో 13రోడ్లు,కాల్వలు, మెయిన్ రోడ్డు నిర్మాణం, భగత్‌సింగ్ కాలనీలో 5వీధులలో కోటి 75లక్షలతో కాల్వల నిర్మాణం, 13కోట్లతో 33కెవి లైన్ షిఫ్టింగ్, హౌసింగ్ బోర్డు ప్రజలకు నీటి సౌకర్యం, 5కోట్లతో పార్క్ నిర్మాణం, ప్రొద్దుటూరుమున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌కు అప్రూవల్, ఆటోనగర్‌లో సొంత నిధులతో రోడ్డు నిర్మాణం, మార్కెట్ ఆధునీకరణ, 4నూతన వాటర్‌ప్లాంట్‌ల నిర్మాణం, వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి నిధులు, ప్రభుత్వా సుపత్రి కినిధులు, గ్రామ, వార్డు సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణం, 1700కోట్లతో ప్రొద్దుటూరు నియోజకవర్గం అక్కా, చెల్లెమ్మలకు సంక్షేమం, దాదాపు 15లక్షలతో జాతీయ జెండా ఆవిష్కరణ, 8కోట్లతో క్లాక్ టవర్ నిర్మాణ పనులు, నెహ్రూ రోడ్డు, గురవయ్య తోట, ఆర్ట్స్ కాలేజి రోడ్డు, శ్రీరాములపేట విస్తరణ ఇదంతా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డినరసింహారెడ్డి, రాజుపాళెం మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆదరించండి

## ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి





# ఆర్ఓ అనుమతితోనే ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించాలి



## రామాపురంలో సాయుధ దళాల కవాతు

రామాపురం, మార్చి 29, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 60 మంది కకేంద్ర బలగాలతో మండలంలోని పలు గ్రామాల్లో లక్కిరెడ్డిపల్లె సీఐ గంగాధర్‌బాబు, రామాపురం ఎస్సై ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకొండ అడవికి నిప్పు -వన్యప్రాణులకు ముప్పు

రామాపురం, మార్చి 29, ప్రభాతవార్త: పాలకొండల అడవికి నిప్పు పెట్టడంతో వన్యప్రాణులకు ముప్పు వాటిల్లుతుందని పలు గ్రామాల రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పాలకొండలు దట్టమైన అడవులు కాబట్టి పచ్చి గడ్డితో కళకళలాడుతూ ఉండేదని ప్రతి వేసవిలో ఈ ప్రాంతంలోబోధ, గడ్డిఎక్కువకావడంతో ఆకతాయిలు నిప్పుపెట్టడంతోవన్యప్రాణులకుముప్పు వాటిల్లుతో ందని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మామిడి తోటలను పరిశీలించిన ఏపీ రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి



రామాపురం, మార్చి 29, ప్రభాతవార్త: గ్రామాలలో మామిడి తోటలు దాదాపు 3 సంవత్సరాల నుంచి పంట చేతికి రాక పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రైతులకు ఉందని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అన్నారు. మామిడి తోట రైతులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు సూచ నలు, సలహాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపంటసాగుఉపాధిహామీపనులు అనుసంధా నం చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏ పట్టాభిరెడ్డి, గడ్డం రామాంజులరెడ్డి, వెంకట మల్లప్ప నాయుడు, సుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.

## కోగటంలో పుత్తాకు అపూర్వ స్వాగతం



కమలాపురం, మార్చి 29, ప్రభాతవార్త: కోగటం గ్రామంలో శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డిబాబూస్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెం టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పుత్తా చైతన్యరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటిల రాజకీయాల కూటమిని తరిమికొడదాం

### - వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ



చిట్వేలి, మార్చి 29, ప్రభాతవార్త: కటిల రాజకీయాలు చేస్తున్న కూటమిని తరిమి కొడదామని వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు కూటమి ఆ తరువాత ప్రజలను విస్మరించిందని గుర్తు చేశారు. 600కు పైగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిందని అందుకే 2019లో టీడీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. జగనన్న ఇచ్చిన హామీలలో 95% అమలు చేశారని తెలిపారు. విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలకు పెద్ద పీట వేశారని ప్రజలను ఆయన పాలనను ఆదరించారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేలిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

### - చంద్రబాబును సీఎం చేయడమే మా ధ్యేయం- కాకర్ల నాగార్జున



చిట్వేలి, మార్చి 29, ప్రభాతవార్త: తెదేపా 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిట్వేలి మండల పరిధిలోని సి.కందులవారిపల్లెలో మండల యువ నాయకులు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం టీడీపీ స్థాపించిన కీర్తి గడించిన నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మండలాధ్యక్షులు బాలు రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, మద్దిన కోటయ్య, కస్తూరి చంద్రయ్య, మన్నూరు సత్యనారాయణ, బుంగటావుల సుబ్బరామయ్య, నంద్యాల ధనుంజయ, కోటకొండ మురళీ, ఒర్సు గుండాలయ్య, ఉపసర్పంచ్‌లు బాలు రెడ్డయ్య, కాకర్ల కోటేశ్వరరావు, మాచిన రవీంద్ర, రాయిన సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## జనాదరణ లేకే చంద్రబాబు రోడ్ షోలు

### బహిరంగ సభలు పెట్టి టిడిపి సత్తా చాటుకోవాలని సవాల్

### మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజాదరణ లేకపోవడంతోనే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలు నిర్వహిస్తున్నారని, వైసీపీ నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగ సభల లాగావిశాలమైన ప్రదేశంలో సభలు ఏర్పాటుచేసి టిడిపి సత్తా చాటుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం స్థానిక పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ఈనెల 27న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేమంతా సిద్ధం పేరుతో గొప్ప బహిరంగ సభ నిర్వహించామని తెలిపారు. ఆ సభలో లక్షలాది మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం జగన్‌మోహన్ రెడ్డిఅభిమానులు పాల్గొన్నారని అన్నారు. లక్షలాది మంది జనంతో నిర్వహించిన గొప్ప బహిరంగ సభ ప్రొద్దుటూరు చరిత్రలో ఏనాడు జరగలేదన్నది వాస్తవమన్నారు. అలాంటి సభలో జనాలు లేక పిఫలమైందన్న టిడిపి అభ్యర్థివరదరాజుల రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. నిజంగా టిడిపి సత్తా నిరూపించాలంటే 40ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన టిడిపి అధినాయకులు చంద్రబాబు నాయుడు ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపిఅభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి విశాలమైన ప్రదేశంలో గొప్ప బహిరంగ సభ ఏర్పాటుచేసి తమ సత్తా చాటుకోవాలని ఆయన సవాల్ విసిరారు. జనాదరణ లేని టిడిపి వైసిపి సభలపై వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో చంద్రబాబు రోడ్ షోలు నిర్వహిస్తూ పట్టణాలలోని జనాలు జమకూడే ప్రాంతాలలో రోడ్ షోలు నిర్వహించి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈనెల 30వ తేది శనివారం ప్రొద్దుటూరులో చంద్రబాబు రోడ్ షో శివాలయం కూడలిలో బదులుగా కోనేటి కాల్వ వీధిలో నిర్వహిస్తే ఇంకా బాగుంటుందని వరదకు సూచించారు. ఈసమావేశంలోబండారుసూర్యనారాయణ, కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ ప్రయోజనాల కోసమే శివచంద్రారెడ్డి టిడిపిలో చేరిక

### వైసిపి నాయకులు సానబోయిన శేఖర్ యాదవ్, కల్లూరు నాగేంద్రా రెడ్డి మండిపాటు



ప్రొద్దుటూరు, మార్చి 29, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తన సొంత ప్రయోజనాల కోసమే వైసీపీ నుండి టిడిపిలో చేరుతున్నారని వైసీపీ నాయకులు సానబోయిన శేఖర్ యాదవ్, కల్లూరు నాగేంద్రారెడ్డిలు మండిపడ్డారు. శుక్రవారం స్థానిక పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైయస్ కుటుంబానికి వీర విధేయుడునని వైఎస్ కుటుంబం తన గుండెల్లో ఉందనిచెప్పిన కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమే టిడిపిలో చేరుతున్నట్లు తేటతెల్లమైందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని ఓడిస్తానని చెబుతూ నేడుటీడీపీలో చేరడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేవలం డబ్బు ఆశతోనే పార్టీ మారుతున్నారని నియోజవకర్గంలో ప్రచారం జరుగుతుందన్నారు. తెలుగుదేశం అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డితో బేరం కుదుర్చుకొనిపార్టీ మారుతున్నట్లు ప్రొద్దుటూరులో ప్రచారం జరుగుతోందని తెలిపారు. గత నాలుగు నెలలుగా శివచంద్రారెడ్డి వ్యవహార శైలి చూస్తే వ్యక్తిగత ప్రయోజన ఆశించి డబ్బు ఆశతో బేరం కుదుర్చుకున్నట్లుగానే ఉందని అనుమానంవ్యక్తం చేశారు. గతంలో వార్డు మెంబర్లను పశువులు కొన్నట్లు ఉన్నారని చెప్పిన శివచంద్ర నేడు తాను చేసిన పనిని ఏమంటారో ఆయన విజ్ఞతకే వదిలేస్తామన్నారు. నిజంగా వైయస్ కుటుంబానికి విధేయుడు అయితే ఎమ్మెల్యేఅభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డికి ఓటు వేయకపోయిన పార్లమెంట్ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం చేయగలవా అని ప్రశ్నించారు. కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్య పెట్టడంతగదన్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మల్లెల రాజారాంరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, మాజీ సర్పంచ్‌బలిమిడి గురుస్వామిలు పాల్గొన్నారు.

## కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 29, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి శుక్రవారం రాజీనామ చేశారు. రాజీనామాలేఖను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబుకు అందించారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో విభేధాల కారణంగా వైసీపీలో ఇమడలేక పార్టీ నుంచి వైదొలగినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరులో జరగబోవు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్రలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ద్వారా టిడిపిలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.



# తెలుగుతేశం పార్టీకి 42 వసంతాలు

### తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్,

మైదుకూరు రూరల్, మార్చి 29, ప్రభాతవార్త: కడప జిల్లా మైదుకూరు మండలంలోని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి 42 వసంతాలు పూర్తిచేసుకుని పేద వాడికి కూడా, గూడు, గుడ్డ, కల్పించి బుడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన తెలుగుదేశం జెండాకి వందనం. తెలుగు జాతి సత్తా ని ప్రపంచానికి పరిచయం చేసిన జెండాకు 42వసంతాలు ప్రపంచంలో తెలుగువారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలిచిన తెలుగుదేశం జెండాకి 42 వసంతాలు. తెలుగు జాతి జెండాకి 42 వసంతాలు మన తెలుగుదేశం పార్టీకి 42 వసంతాలు. ప్రజల కోసం..ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేసి తెలుగుదేశం ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీలో 70కుటుంబాలు చేరిక



ఖాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త: ఖాజీపేట మండలం బి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్తూరు శ్రీనివాసులు రెడ్డి, అశోక్ రెడ్డి, ముత్తూరు వెంకటరెడ్డి, చిరంజీవి రెడ్డి, మనికంఠరెడ్డి తదితర వారి అనుచర వర్గం సుమారు70 కుటుంబాల వారు మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఓ తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్‌మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నా గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం అని, నా గెలుపు కోసం కృషి చేసిన వారందరిని నేను ఎప్పుడు మర్చిపోనూ అని, మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పరెడ్డి లక్ష్మిరెడ్డి, ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, ముత్తూరు రఘురామిరెడ్డి, తేదేపా నేతలు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



ముద్దనూరు, మార్చి 29, ప్రభాతవార్త: మండలంలోని అన్ని చర్చిలలో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ముద్దనూరు పట్టణం నందు సీఎస్ఐ, ఎస్పీజి,(సిఎస్ఐ) ఆర్‌సీఎం, మన్నా, హెబ్రోన్, హోసన్న శాల ప్రార్ధనా మందిరాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎల్ఎమ్ కాంపౌండ్‌లోని సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ పాస్టర్ దేవసహాయం, నాలుగురోడ్ల సమీపంలో ఉన్న సీఎస్ఐ(ఎస్పీజి) చర్చిలోరెవరెండ్ పాస్టర్ సంతోష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గుడ్ ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రేమ, కరుణ, క్షమ, సహణం, త్యాగం ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని, జీసస్‌మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే ఏసు క్రీస్తు శిలువలో పలికిన మాటల గురించి భక్తులకు వివరించారు. మానవులు చేసిన పాప పరిహారార్ధం కోసం ఏసుక్రీస్తు శ్రమలు అనుభవించి శిలువలో ప్రాణాలు అర్పించినట్లు చెప్పారు. ఆర్‌సీఎం పాస్టర్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు, వివిధ వేషధారణలతో సిలువను మోస్తూ క్రైస్తవులు పురవీధుల్లో తిరిగారు. అనంతరం ఎల్ఎమ్ కాంపౌండ్‌లో భక్తులకు ప్రేమ విందు ఏర్పాటుచేశారు. కులాలకు అతీతంగా ముస్లిం సోదరులు కూడ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘం సభ్యులు, సిస్టర్లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రాయచోటి ఆధ్వర్యంలో కూలింగ్ అద్దాలు పంపిణీ

### - లయన్స్ క్లబ్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి - సిఐ సుధాకర్‌రెడ్డి



రాయచోటి, మార్చి 29, ప్రభాత వార్త : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పోలీసులకు శ్రీసాయి కంటి ఆసుపత్రి ప్రొప్రైటర్ శ్రీకాంత్‌రెడ్డి దాతృత్వంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బ్లూ కోర్ట్ పోలీసులకు ఇబ్బంది కలగకుండా వారికి కూలింగ్ అద్దాలను అందజేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథరెడ్డి తెలిపారు. అనంతరం శ్రీసాయి కంటి ఆసుపత్రి ప్రొప్రైటర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకూ ఎండ తీవ్రత పెరుగుతున్నందున రాయచోటి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా బ్లూ కోర్ట్ పోలీసులు నిరంతరం ఎండలో తిరుగుతున్నందున వారికి తన వంతుగా కూలింగ్ అద్దాలు అందజేయడం జరిగిందని, అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ షేక్. మహమ్మద్, నాగార్జునాచారి, కోశాధికారి హరీష్‌చంద్ర, శివారెడ్డి, రత్నమాచారి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30న గుంటూరులో జరిగే ఎమ్మార్పీయస్, ఎమ్ఎస్‌పీ అనుబంధ సంఘాల సమావేశం జయప్రదం చేయండి



పీలేరు, మార్చి 29 ప్రభాతవార్తః నియోజకవర్గంలోని కేవి.పల్లె, పీలేరు నియోజకవర్గాల ఎమ్మార్పీయస్ అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకష్ణ మాదిగ మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ మహాజన నేత మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ చట్టబద్దతకై గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నా రాజకీయ పార్టీలు చలనం లేదని అందులో భాగంగా గత నవంబరు 11న మందకష్ణ మాదిగ నాయకత్వంలో లక్షలాది మందితో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై భారతదేశ ప్రధానమంత్రి హాజరైన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించకుండా మోసం చేసిన అన్ని రాజకీయ పార్టీల తరఫున క్షమాపణ చెబుతూ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్దతకై మందకష్ణ మాదిగ నాయకత్వంలో కార్యకర్తలా పనిచేస్తానని స్పష్టంగా సభాముఖంగా తెలియజేసి 3నెలలు కాకనే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గురు లాయర్లు బెంచ్‌తో ఏర్పాటైన విస్తత స్థాయి ధర్మాసనం ముందు ఫిబ్రవరి 6,7,8 తేదీలలో వాదోపవాదాలు జరగడం మనందరికి తెలిసిన విషయమే ఇచ్చిన మాట ప్రకారం అండగా ఉన్న బీజేపీ ప్రభుత్వానికి గతంలో ఎస్సీ వర్గీకరణ చేసి మళ్లీ మేము వర్గీకరణ చేసి మాదిగల భవిష్యత్తుకై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి పెద్దపీఠ వేస్తామని తెదేపా సంయుక్తంగా ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడమే ప్రధాన కర్తవ్యంగా మందకష్ణమాదిగ ముఖ్య అతిధులుగా 30న జరిగే సమావేశానికి హాజరవుతారన్నారు. ఈకార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ నాయకులుహాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా 42వ తెదేపా ఆవిర్భావ దినోత్సవం



పీలేరు, మార్చి 29 ప్రభాతవార్తః తెదేపా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేకు కట్‌చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 సంవత్సరాల ముందు తెలుగువారి ఆత్మగౌరవం పేరుతో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగువారి ఆరాధ్య నాయకుడు ప్రజలే నాయకులు ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయంఅంటూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి శ్రీనందమూరి తారకరామారావు తెదేపా పార్టీని స్థాపించారు. నాటి నుంచి నేటి వరకు సమాజ సేవలో తెదేపా పార్టీ, కార్యకర్తలు అతి ఉత్సాహంతో ముందడుగు వేస్తున్నారు. అదే స్ఫూర్తితో 2024లో తెదేపా పార్టీని విజయోత్సవంగా గెలిపించి ఈ ఆంధ్రరాష్ట్ర పురుద్దరణకు అంకిత భావంతో పనిచేస్తామని తెదేపా కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

కేవి.పల్లెలో ః42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో తెదేపా నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఆవిర్భావదినోత్సవం జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు గీతాంజలి, జీవి.రమణ, గాలి సుధాకర్‌నాయుడు, వెంకటరమణనాయుడు, శివారెడ్డి, యర్రమరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓ అనుమతితోనే ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించాలి



పీలేరు, మార్చి 29 ప్రభాతవార్తః ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణకు అర్ఓ ఆమోదం తప్పనిసరి అని పీలేరు ఎన్నికల సహాయ అధికారి మహబూబ్‌బాషా , ఎంసీసీ అధికారం ఉపేంద్రరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఎన్నికల అధికారి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పట్టణ పరిధిలోని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు వారు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రాతిపదిక చట్టం 127ఏ అనుసరించి రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి వినియోగించే ప్రచార సామగ్రిని ముద్రించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ముద్రణాలయ నిర్వాహకులుతమకు వచ్చిన ఆర్డరుతో పాటు ఆర్ఓ అనుమతి పత్రం కూడా ఉందా లేదా అన్న విషయాన్ని పరిశీలించుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే వాటిని ముద్రించే ముందు సిద్ధం చేసిన ప్రూఫ్‌ను ఆర్ఓకు సమర్పించి ఆ తరువాత ఆమోదం పొందాకే ముద్రించాలని వాటిపై ముద్రించిన కాపీల సంఖ్య ముద్రణాలయం పేరు కూడా విధిగా ఉండాలని సూచించారు. ఈసమావేశంలో డిప్యూటీ తహశీల్దారులు ప్రదీప్, సుబ్రమణ్యం, కిరణ్, ముద్రణాలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి పాఠశాలల పక్కా భవనాలు నిర్మించాలి

### పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలి
### తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి
### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్



పీలేరు, మార్చి 29 ప్రభాతవార్తః నియోజకవర్గవ్యాప్తంగా నాడు-నేడు పనులలో గుర్తింపు పడని ప్రభుత్వ వసతి, పాఠశాలలను గుర్తించి పక్కా గహాలను ఏర్పాటుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పీలేరులో ఏఐఎస్ఎఫ్ సమావేశం భరత్ అధ్యక్షతన జరిగిందిఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపుగా కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం వసతి గృహాలలను అద్దె భవనాలలో నడుపుతున్నారని అలాగే వసతిగహాలకు పాఠశాలకు కేటాయించిన భూములను గుర్తించి నాడు-నేడు పనులు కింద పక్కా భవనాలను నిర్మించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంఐదు సంవత్సరాలు పూర్తైనా ఇంతవరకు వసతిగహాల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పట్టించుకునే నాధుడే లేదన్నారు. ఇప్పటికైనా జగన్‌మోహన్‌రెడ్డి పదవి విరమణ కాలంలోగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వసతిగహాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయాలని డిమాండు చేశారు. అలాగే తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వసతిగహాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు సమస్యలు ఉన్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు కేటాయించకుండా వాటి మనుగడను ప్రశ్నార్థకం చేసింది. ఉన్నత విద్యను విదేశీ శక్తులకు కట్టబెట్టడానికి విదేశీ యూనివర్శిటీలకు అనుమతిస్తూ చట్టాలను చేసింది. ఈవిధానాల పలితంగా పేద అట్టడుగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు ఈకార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, భరత్, దినేస్, నాగేంద్ర, రెడ్డిశేఖర్, మస్తాన్, ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం, అభివద్ధి వైకాపా ప్రభుత్వ లక్ష్యం



పీలేరు, మార్చి 29 ప్రభాతవార్తః ప్రజా సంక్షేమం, అభివద్ధి వైకాపా ప్రభుత్వ లక్ష్యమని అన్నమయ్య జిల్లా పంచాయతీ రాజ్ అభివద్ధి మండలి సభ్యులు డాక్టర్ షేక్ హబీబ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జెండామాను వీధి, పాతబస్టాండు, నెహ్రూబజారు తదితర ప్రాంతాలలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలంటూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హతగల వారందరికి అందజేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మళ్లీ మనకు సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మళ్లీ మనం మన జగనన్న గారిని మరోసారి ఆశీర్వదిం చాలని కోరారు. అలాగే రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయానికి అందరూ సహకరించాలని ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఎన్‌వి. చలపతిహరిత పెద్దోడు, ఎంపీటీసీ ఇబ్రహీం, వార్డుమెంబర్లు శ్రీనాదరెడ్డి, ఆబీద్, రమణ, పరమేష్, నాగభూషణం, రెండవ సచివాలయ కన్వీనర్ సునీల్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మల్లికార్జున, పార్టీ కార్యకర్తలు భాస్కర్‌రెడ్డి, గడిబాషా, జిలాని, సూరి, అల్లాబక్షు, నిజామ్, జావిద్, జెట్టి మణి, రవీంద్ర, రహంతుల్లా, మాజీ ఉపసర్పంచి మహబూబ్‌బాషా, ముస్తక్, దేవేంద్ర, మని తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎస్ఐ టౌన్ చర్చిలో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

కమలాపురం, మార్చి 29, ప్రభాతవార్త: ఏసుక్రీస్తు సిలువ వేయబడి మనుషులను పాపం నుంచి విముక్తి చేసిన పవిత్ర దినంగా శుభ శుక్రవారం ప్రార్ధనలు కమలాపురంలోని సీఎస్ఐ టౌన్ చర్చిలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కమలాపురం రైల్వేగేటు నుంచి సీఎస్ఐ చర్చి వరకు సిలువ యాగం ఏసుక్రీస్తు చెప్పిన 7 మాటలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్‌టిఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి
## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి



మదనపల్లె(ములకలచెరువు), మార్చి 29 ప్రభాతవార్త:
ఎన్‌టిఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తంబళ్ళపల్లె నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మొలకలచెరువులో టిడిపి ఆవిర్బావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి జెండాను ఆవిష్కరించి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మార్చి 29న 1982లో ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పేద, బడుగు బలహీనవర్గాల్లో రాజకీయ, సామాజికి ఆర్థిక చైతన్యాన్ని పెంచిన నేత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ఎన్నుకోవాలన్నారు. ఐదేళ్ళలో వైకాపా చేపట్టిన అరాచకాలను ప్రజలకు వివరించి తెలుగుదేశంపార్టీ గెలిపొందేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపిలతో కలసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సీడ్‌మల్లికార్జుననాయుడు, నాయకులు పర్వీన్‌తాజ్, గుత్తికొండ త్యాగరాజు, సురేంద్రయాదవ్,పోతుల సాయినాథ్, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## తెలుగుతేశం పార్టీకి 42 వసంతాలు
## తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్

మైదుకూరు రూరల్,మార్చి 29,ప్రభాతవార్త:
కడప జిల్లా మైదుకూరు మండలంలోని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి 42 వసంతాలు పూర్తిచేసుకుని పేద వాడికి కూడా,గూడు,గుడ్డ,కల్పించి బుడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన తెలుగుదేశం జెండాకి వందనం.తెలుగు జాతి సత్తా ని ప్రపంచానికి పరిచయం చేసిన జెండాకు 42వసంతాలు ప్రపంచంలో తెలుగువారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలిచిన తెలుగుదేశం జెండాకి 42 వసంతాలు.తెలుగు జాతి జెండాకి 42 వసంతాలు మన తెలుగుదేశం పార్టీకి 42 వసంతాలు.ప్రజల కోసం..ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేసి తెలుగుదేశం ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## నీటిఎద్దడి నివారణకు చర్యలు



మైదుకూరు మార్చి 29, ప్రభాతవార్త :
మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలోమరియు ముఖ్యంగా సర్వాయపల్లిరోడ్డు తదితర ప్రాంతాలలో నీటి ఎద్దడి తాండవించింది,ఒకవైపు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూనే.మరో పక్క భూగర్భజలాలపెంపులో భాగంగా మైదుకూరు యర్రచెరువుకు తెలుగుగంగ అంతర్భాగమైన జలాశయం రెండు నుండి నీటిని నింపే చర్యలకు పురపాలక చైర్మెన్ మూచనూరు చంద్ర యుద్ధ ప్రాతిపదికన చర్యలు చెపట్టడం జరిగింది.అందులో భాగంగా తెలుగు గంగజలాశయం నుండి నీటినిసరఫరా చేసేందుకు అవరోధమైన పనులను పూర్తి చేస్తున్నారు.ఇందులో భాగంగా తెలుగుగంగ నీటిని చెరువుకు మళ్లించారు.ఈ కార్యక్రమంలో వెంకట సుబ్బయ్య తదితర వైసిపినాయకుల ఉన్నారు.

## తెలుగుదేశం అభ్యర్థి బాలసుబ్రమణ్యంను
## కలిసిన ఒంటిమిట్ట నేతలు



రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త
రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను ఒంటిమిట్ట టిడిపి నేతలు శుక్రవారం కలిశారు. పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్, ఒంటిమిట్ట మండల టిడిపి నేత కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గజమాలతో బాలసుబ్రమణ్యంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి నేతలు బాలకృష్ణ, వినోద్ కుమార్ రెడ్డి, ప్రతాపరెడ్డి, తులసి, దిలీప్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...
## 273 ఫిర్యాదులకు 266 పరిష్కారం
## రూ.1,09,89,640 ల నగదు, రూ.54,06,904 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.పి.ఎస్.(1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 143 ఫిర్యాదులు అందగా 142 పరిష్కరించడం జరిగింది. 1 ప్రోగ్రెస్ లో ఉంది. సోసియల్ మీడియా ద్వారా 16 ఫిర్యాదులు అందగా... 16 పరిష్కరమయ్యాయి. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (29-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.1,09,89,640 ల మేర నగదు, రూ.54,06,904 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 186 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది.

## ఘనంగా 42వ టిడిపి ఆవిర్బావ దినోత్సవం...



రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజాపురం వద్ద నూతనంగా ఏర్పాటేచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో 42వ టిడిపి ఆవిర్బావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించార ు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు నాయకులు పాల్గొని భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు.ఈ సందర్బంగా సాయి వికాస్ రెడ్డి పంతగాని నరసింహ ప్రసాద్ లు మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం పార్టీ యుగం అని ప్రజా సంక్షేమానికి మంచి రోజులు రానున్నాయని రాక్షస పాలనకు చరమగీతం ప్రజలు పలకనున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అనిత దీప్తి,గుండయ్య నాయుడు,రాజశేఖర్,చంద్ర,వేణుగోపాల్ రెడ్డి,గౌతం రాజు,రాజా తోపాటు,ఓబులవారిపల్లి,చిట్వేలి,కోడూరు మండలాల నుండి భారీ ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి.

## రాజంపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ
## ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త
రాజంపేటలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ ఇంచార్జ్ చెంగల్రాయుడు నివాసం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ కృష్ణుడు జగన్మోహన్రాజు కార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అలాగే మేడ విజయ్ శేఖర్ రెడ్డి కార్లయంలో కూడా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సుధాకర్ , గన్నె నరసయ్య, ప్రతాప్ రాజు, టి సంజీవరావు, దగ్గుపాటి మనీ, కోటయ్య నాయుడు, సతీష్ రాజు, రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### రాజంపేట టిడిపిలో
## అసంతృప్తి సెగలు
### అనుచరులతో చర్చించిన
### తర్వాతే నిర్ణయం బత్యాల చెంగల్రాయుడు



రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త
రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపిక తర్వాత అసంతృప్తి బయటపడింది. టికెట్ ఆశించిన బత్యాల చెంగల్ రాయుడు కు టికెట్ రాక రాకపోవడంతో ఆయన వర్గీయులు ఆందోళనకు దిగారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి ప్రతాప్ రాజు, ఇడిమడకల కుమార్ ఆధ్వర్యంలో కొంతమంది కార్యకర్తలు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కొందరు పార్టీ ఫ్లెక్సీలు, కరపత్రాలను దగ్ధం చేశారు. ఎస్సీ సెల్ నేత మంద శ్రీనివాసులు ఓ భవనం ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్ చేశాడు. పార్టీ నాయకులు సర్ది చెప్పి కిందకు దింపారు. టికెట్ దక్కకపోవడంపై రాజంపేట టీడీపీ ఇన్చార్జి బత్యాల చెంగల రాయుడు మీడియా సమావేశం మీడియాతో మాట్లాడారు.తనపై చంద్రబాబు నాయుడుకు కొంత అపోహలు ఉండేవి వాటి నిష్పత్తి చేయడం కూడా కూడా జరిగింది.టికెట్ నీకే ఇస్తా, గెలుచుకొని రా అని ముందు రోజు చంద్రబాబు నాయుడు చెప్పారు.ఇప్పుడు ఏం జరిగిందో తెలియదు.రాజంపేటకు జిల్లా కేంద్రం పోయింది, వైద్య కళాశాల పోయింది.రాజంపేట ప్రజలు ఏం చేసినా ఆమోదిస్తారనే అభిప్రాయం పార్టీ పెద్దల్లో ఉంది.ఐదు ఏండ్లు నాతో ఉన్న, కార్యకర్తల అభిప్రాయం మేరకు నడుచుకుంటా.అన్ని మండలాల కార్యకర్తలతో మాట్లాడతా.నెల్లూరులో చంద్రబాబును కలిసేందుకు ప్రయత్నం చేశాను, బాబు హెలికాప్టర్ సాంకేతిక లోపం వల్ల కలవలేకపోయానని బత్యాల పేర్కొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

రాయచోటి, మార్చి 29, ప్రభాత వార్త :
ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. సుండుపల్లె, రాయవరం, తిమ్మసముద్రం గ్రామాల ప్రజలకు అవగాహన సదస్సులు ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయంగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ఎలాంటి అపోహలు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటుట హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహబూబ్‌బాషా, రాయచోటి రూరల్ సిఐ తులసిరామ్, సుండుపల్లె ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఘనంగా టిడిపి 42వ అవిర్బావ దినోత్సవ వేడుకలు,మైదుకూరు మార్చి 29, ప్రభాతవార్త : మైదుకూరు తెలుగుదేశం పార్టీ 42వ అవిర్బావ దినోత్సవ వేడుకలు ఆపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,ఆకుల క్రిష్ణయ్య,శీర్ల నాగమోహన్,రాకెట్ రఫీ,యాపర్ల వెంకట సుబ్బారెడ్డి,బిజేపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు,ధనపాల రవి,రామసుబ్బనాయుడు,జయరామ్,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.



## 20వ వార్డులో వైసీపీ అభ్యర్థి
## ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు, మార్చి 29, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డులో కౌన్సిలర్ నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి గడపకు వెల్లి వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి లబ్ది వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు కోటవీధి రమేష్ మరియుస్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆదరించండి
## ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి



దువ్వూరు, మార్చి 29, ప్రభాతవార్త: వైకాపా పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి తిరిగి ఆదరించాలని మైదుకూరు శాసనసభ్యుడు ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నీలాపురం గ్రామ పంచాయతీలో దాసరిపల్లె,నీలాపురంలో వైకాపాను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలో తిరుగుతూ వైకాపా చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. నీలాపురంలోకి రాగానే గ్రామసచివాలయం, రైతుభరోసా. విలేజ్ హుల్త్ క్లీనిక్‌లను సుమారు కోటి రూపాయల ఖర్చుతో నిర్మించామని, ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని చంద్రబాబు మాటలు నమ్మవద్దన్నారు.గతంలో డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ అని చెప్పి ప్రజలను మోసంగించాడని విమర్శించారు. చంద్రబాబు చెప్పేది ఒక్కటి చేసేది ఒక్కటని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలలో98శాతం నెరవేర్చారన్నారు. అందువల్ల తిరిగి ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరు వైకాపాను ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ రామయ్య, రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ రమేష్, హరినాథ్ రెడ్డి, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ఆసీఫ్ అలీఖాన్‌కు కన్నీటి వీడ్కోలు
## - పాడె మోసిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మార్చి 29, ప్రభాతవార్త: వైసీపీ సీనియర్ నాయకుడు, రాయచోటి మున్సిపాలిటీలోని 30వ వార్డు కౌన్సిలర్ ఆసీఫ్ అలీఖాన్ అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. అంతిమ యాత్రలో పట్టణంలోని వారి నివాసం నుంచి బంగ్లా సమీపంలో ఉన్న దారుల్ వులుమ్ మదరసా నుంచి పెంట మసీదు వరకు జరిగింది. శ్రీకాంత్‌రెడ్డి ఈ అంతిమ యాత్రలో పాడె మోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసీఫ్ అలీఖాన్ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా
## ఓటు హక్కును వినియోగించుకోవాలి



రాయచోటి గ్రామీణ, మార్చి 29, ప్రభాతవార్త:
ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన అవగాహన సదస్సులు నిర్వహించి ప్రసంగించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎలాంటి అల్లర్లు, అలజడులకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో విద్యార్థి మృతి



రాజుపాళెం,మార్చి29,ప్రభాతవార్త.
మండల పరిధిలోని తొండలదిన్నె గ్రామంలో శక్రవారం కరెంట్‌షాక్‌తో విధ్యార్థి నొస్సం బాబుసా(17)మృతి చెందాడు ఈవిషయమై యస్ఐ తులసినాగప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.విరాలలోకి వెళ్ళితే పోలీసుల కథనం మేరకు పంటపోలానికి నీటి తడులు అందించు క్రమంలో మోటారు వద్ద కరెంట్ షాక్ తగిలి విద్యార్థి అక్కడికి అక్కడే మృతి చెందాడు.మృతుడు ఇటీవల జరిగిన 10వతరగతి పరీక్షలు వ్రాశాడు.దీంతో గ్రామంలో విషదచాయలు అలుముకున్నాయి.